విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
శనివారం 09 నవంబరు 2024 8 పేజీలు

- వార్త మెయిన్‌లో

కిక్కు ఎక్కింది..... మాట మారింది

- గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు
- బహిరంగంగా వేలం పాటలు నిర్వహిస్తున్న తెలుగు తమ్ముళ్లు
- లక్ష నుండి 3 లక్షల రూపాయలు పలుకుతున్న బెల్ట్ షాపులు
- ఎవరైనా మేము చూసుకుంటాం... కాదు అంటే తాట తీస్తాం
- డి.వి.సత్రంలో సెలయేరులా పారుతున్న మద్యం
- శ్రీధవమల్లిలో వేలంలో రగడ

మత్తు వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడి ఎన్నో కాపురాలు నాశనమయ్యాయి. దీనికితోడు అధికంగా మద్యం సేవించి మహిళలపై అత్యాచారాలు ఆపై హత్యలు జరుగుతున్నాయి. యువతతోనే దేశాభివృద్ధి అంటారు. అలాంటి యువకులు అధికంగా మత్తుకు బానిసై వారి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు.

గోకులం షెడ్‌ల నిర్మాణంలో...

జియో ట్యాగింగ్ తప్పనిసరి

- పూర్తి అయిన పనుల బిల్లులు వెంటనే అప్ లోడ్ చేయండి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు : జిల్లాలో గోకులం షెడ్‌ల నిర్మాణంలో వెటర్నరీ అసిస్టెంట్లు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ డ్వామా, పశు సంవర్ధక శాఖ ఏడి, ఏపిఓ లు, వెటర్నరీ డాక్టర్ లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నుండి

2

పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు... పట్టణాల్లో 2 సెంట్లు

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు చొప్పున రుణం మంజూరు చేయాలి

నవంబర్ 18న గ్రామ సచివాలయాల వద్ద ఆందోళన

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని ఆ ఇళ్ళ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి డిమాండ్ చేశారు.

- వార్త మెయిన్‌లో

దళితులను విస్మరిస్తే పాలకులకు పుట్టగతులుండవ్

- డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు హెచ్చరిక

దళిత హక్కులను విస్మరిస్తే పాలకలకు పుట్టగతులు ఉండవని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు హెచ్చరించారు. శుక్రవారం దళిత హక్కుల పోరాట సమితి చిత్తూరు జిల్లా నిర్మాణ సభ ఎస్టీయూ కార్యాలయంలో వి.దామోదరం అధ్యక్షతన జరిగింది.

- వార్త మెయిన్‌లో

విజన్-2047 లక్ష్యంగా సీఎం కృషి

భారత్‌కు యువతే వెన్నెముక - యువత భవిష్యత్తు కోసం సీఎం చంద్రబాబు కృషి

తిరుపతిలో వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు త్వరలో భూమిపూజ

ఎస్వీ యూనివర్సిటీకి ఖేలో ఇండియా, శాప్ నుంచి నిధులు : శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

విశాలాంధ్ర - తిరుపతి: యువత భవిష్యత్ కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారిస్తున్నారని, విజన్ 2047 లక్ష్యంతో రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని యువజన, క్రీడాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీలో డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ ఎఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన "యువతరంగ్-24" యూత్ ఫెస్టివల్ శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడుతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి యూత్ ఫెస్టివల్‌ను వారిరువురూ ప్రారంభించారు. ఈ సందర్భంగా 35 అనుబంధ కళాశాలల నుంచి విద్యార్థినీవిద్యార్థులు పాల్గొని నృత్యప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి యువతే వెన్నెముకని, యువత సన్మార్గంలో నడిచి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే ఆశయంతో సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు.

2

జియో ట్యాగింగ్ తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా గోకులం షెడ్ల పురోగతి పై జిల్లా కలెక్టర్ డ్వామా పి డి రవి కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్ తో కలసి ఏడి లు, ఏపీఓలతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2,327 గోకులం షెడ్ లు మంజూరు కావడం జరిగిందని,ఇందులో 1,911 కు టెక్నికల్ శాంక్షన్ ఇవ్వడం జరిగిందని,1377 కు జియో ట్యాగింగ్ పూర్తి చేయడంజరిగిందని,ఇప్పటి వరకు 460 పనులు గ్రౌండింగ్ కావడం జరిగిందని తెలిపారు. పనులు మంజూరైన చోట టెక్నికల్ శాంక్షన్ వచ్చిన వెంటనే జియో ట్యాగింగ్ తప్పని సరిగా చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. పాడి రైతులు గోకుల షెడ్ లను నిర్మించుకునేలా పశు సంవర్ధక శాఖ సహాయకులు క్షేత్ర స్థాయిలో అవగాహన పెంచే విషయంలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. మండలం వారీగా మంజూరైన పనులలో ప్రారంభించని పనులకు గల కారణాన్ని ఏడి లు, ఏపిఓ సమీక్షించాలన్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వీటి పురోగతిని సమీక్షించాలన్నారు. ప్రతి మండలానికి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని, వారానికి ప్రతి మండలంలో 10 నుండి 15 షెడ్ల వరకు గ్రౌండింగ్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. వంద శాతం టెక్నికల్ శాంక్షన్,జియో ట్యాగింగ్ చేయడం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.భౌతికంగా పనులు పూర్తి అయిన చోట అందుకు సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారము గోకులం షెడ్ల నిర్మాణం జరగాలన్నారు.

పొన్నాలమ్మకు వెండి బిందె బహూకరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం పానగల్ లో వెలసిన పొన్నాలమ్మ అమ్మవారికి శుక్రవారం ఏర్పేడు మండలం చిన్న అంజిమేడుకు చెందిన కందాటి రాధిక, కందాటి లావిత్ అనే భక్తులు సుమారు రూ.2 లక్షల విలువ చేసే వెండి బిందెను బహూకరించారు. ఆలయ ఛైర్మన్ పుదురు లక్ష్మణ్ రెడ్డి ఈ విరాళం స్వీకరించారు,. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జగదీష్ పాల్గొన్నారు.

కోబాక రోడ్డులో మద్యం దుకాణాలు పెట్టొద్దు...

విశాలాంధ్ర- ఏర్పేడు: ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో కోబాక రోడ్డు మార్గాన రెండు మద్యం దుకాణాలు పెట్టడానికి నిర్వాహకులు ప్రయత్నం చేశారు. అయితే కోబాక రోడ్డు మార్గంలో ఒకవైపు గ్రామ దేవత ఎల్లమ్మ ఆలయం, మరియు నాగాలమ్మ దేవాలయం ఉండడంతోపాటు మరో పక్క ఓ ప్రైవేట్ స్కూల్ వుండడం వల్ల గ్రామస్తులు ఆ ప్రాంతంలో మద్యం దుకాణాలు పెట్టొద్దని అధికారులకు తెలియపరిచారు. అంతేకాకుండా కోబాకు రోడ్డు మీదుగా సుమారు 10 గ్రామాలకు నిత్యం మహిళలు, , స్కూల్ పిల్లలు ప్రయాణం చేస్తుంటారు. అదేవిధంగా కోబాకు రోడ్డు సింగిల్ రోడ్డు కావడంతో మండలంలోని ప్రజా సంఘాలు మరియు చుట్టుపక్కల గ్రామస్తులు కోబాకు రోడ్డులో బ్రాందీ షాప్ పెట్టడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో దుకాణాలు ఆ ప్రాంతంలో పెట్టొద్దని నిర్వాహకులకు అధికారులు తెలియపరిచారని తెలిసింది...

పనబాక లక్ష్మికి సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యురాలుగా నియమింపబడిన కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మిని శుక్రవారం తిరుపతి పార్లమెంటు తెలుగు రైతు ఉపాధ్యక్షులు తాక్కలపాటి ప్రకాష్ నాయుడు తిరుమలలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఆమెకు పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోగినేని సురేష్ నాయుడు పాల్గొన్నారు.

విజన్-2047 లక్ష్యంగా సీఎం కృషి

(మొదటి పేజీ తరువాయి) యువత డ్రగ్స్ మహమ్మారి నుంచి బయటపడాలని, పెడత్రోవ పట్టిన యువత మార్పునకు కల్చరల్, స్పోర్ట్స్ దోహదపడతాయన్నారు. సీఎం చంద్రబాబు విజన్ 2047 లక్ష్యంతో రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. విభజన అనంతరం తిరుపతి ఎయిర్పోర్టును ఆనుకుని ఉన్న కంపెనీలను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని, కార్పొరేట్, టెక్నాలజీ కంపెనీలన్నీ ఆంధ్రప్రదేశ్‌వైపే చూస్తున్నాయన్నారు. తిరుపతి వేదికగా వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తిరుపతి వేదికగా వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు త్వరలోనే భూమిపూజ చేస్తామని, క్రీడావేదికగా తిరుపతి ఎస్వీ యూనివర్సిటీని అభివృద్ధి చేస్తా మని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విద్యార్థి, యువత భవిష్యత్ కోసం సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారిస్తున్నా రని, క్రీడారంగానికి పెద్దపీట వేసి క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. యువతను క్రీడలపై దృష్టి పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఉద్యోగ కల్పనలో స్పోర్ట్స్ కోటాను 2శాతం నుంచి 3శాతానికి పెంచిన ఏకైక సీఎం చంద్రబాబేనని, ఒలింపిక్స్ క్రీడాకారుల ప్రోత్సాహకాలను రూ.70లక్షల నుంచి రూ.7కోట్లకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అంతర్జాతీయస్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు యూనిఫాం ఉద్యోగాల్లో డైరెక్ట్ రిక్రూట్మెంట్ అమలు చేయనున్నామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో క్రీడాపాలసీలు లేవని, క్రీడారంగాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తూనే క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్న ఏకైక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. రాష్ట్రంలోని యువతకు స్థానికంగా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు విదేశీ కంపెనీలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే దిశగా మంత్రి లోకేష్ విదేశీ కంపెనీలతో సమావేశమయ్యారన్నారు. ఇప్పటికే పలు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కూడా చేసుకుందన్నారు. స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించేలా మంత్రి లోకేష్ కృషిచేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా 4057 పాఠశాలల్లో స్కూల్ గ్రౌండ్స్ ఏర్పాటుకు జీవో తీసుకొచ్చారన్నారు. ఎస్వీ యూనివర్సిటీ క్రీడారంగం అభివృద్ధికి ఖేలో ఇండియా, శాప్ నుంచి నిధులు కేటాయించేందుకు కృషి చేస్తామని, యువత క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటాను సద్వినియోగం చేసుకోవాలని శాప్ ఛైర్మన్ కోరారు. ఈ కార్యక్రమానికి ముందుకు శాప్ ఛైర్మన్ జెండా ఊపి యూత్ ఫెస్టివల్ ర్యాలీని ప్రారంభించారు. అలాగే యూనివర్సిటీ విద్యార్థులు ఫ్లాష్‌మాబ్ ప్రదర్శించి ముఖ్యఅతిథులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సీహెచ్ అప్పారావు, ప్రొఫెసర్లు నాదాల భూపతినాయుడు, పీవీ నరసింహ, రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్ చంద్రారెడ్డి, యూనివర్సిటీ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

పుత్తూరు రూరల్ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన జి.రవీంద్ర

విశాలాంధ్ర పుత్తూరు : పుత్తూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా గురువారం సాయంత్రం ఐదు గంటలకు జి .రవీంద్ర బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయనకి నారాయణవనం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది స్వాగతం పలికారు.పుత్తూరు రూరల్ సర్కిల్ పరిధిలోని నారాయణవనం విజ్జాటూరు కెవిపి పురం పుత్తూరు మండలం వడమల పేట మండల పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఇందుకు స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బందితోపాటు పుత్తూరు రూరల్ సర్కిల్ పరిధిలోని నాయకులు కార్యకర్తలు ప్రజలు సహాయ సహకరించాలని ఆయన కోరారు

నేడు ఓటర్ నమోదు సవరణ

విశాలాంధ్ర - పుత్తూరు: పుత్తూరు పుర పాలిక పరిధిలోని అన్నీ పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరి రివిజన్ అఫ్ డేట్ కోసం ఈ నెల 9, 10,23,24 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్ నమోదు సవరణ చేయడానికి బూత్ లెవల్ అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారని మున్సిపల్ కమిషనర్ మంజునాథ్‌గౌడ్ తెలిపారు. అందువల్ల పట్టణంలోని కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవచ్చుని, తొలగింపు కోసం అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ఈ అవకాశంను పుర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాహుకాల అభిషేకానికి విశేష స్పందన

విశాలాంధ్ర చౌడేపల్లి : శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహించిన రాహుకాల అభిషేకానికి విశేష స్పందన లభించింది తెల్లవారు జామునే ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ గావించారు అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో అమ్మవారికి రాహుకాల అభిషేకం నిర్వహించారు అనంతరం పాత కళ్యాణకట్ట భవనంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు అన్నదానానికి పలమనేరు నవీన్ కుమార్ అతని మిత్ర బృందం కూరగాయలను విరాళంగా అందించారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

తిరుమల డైరీ సమీపంలో రహదారి ప్రమాదం

సంఘటనా స్థలంలో ఒకరు మరణం - ఇద్దరికిగాయాలు

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిధిలోని జాతీయ రహదారిపై శుక్రవారం స్కూటీ ఆటోను అదిగమించే ప్రయత్నంలో అదుపుతప్పి ఆటోను ఢీకొట్టి పడిపోయింది. వెనుక వస్తున్న మరో మోటారు సైకిల్ స్కూటీని ఢీకొట్టడంతో, స్కూటీ నడుపుతున్న శ్రీరాంవెంకటరమణయ్య (46) తీవ్ర గాయాల పాలై సంఘటన స్థలంలో ప్రాణాలు కోల్పోయారు. పెదపరియ గ్రామం నుండి గూడూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది అని చిల్లకూరు పోలీసు వారు తెలిపారు. ఈ ప్రమాదం లో చంద్రశేఖర్, సుజాత అనే ఇరువురు గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. చిల్లకూరు ఎస్ ఐ సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సత్సంగ్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - చౌడేపల్లి : చౌడేపల్లి మండలం పెద్ద కొండా మారి గ్రామపంచాయతీ కోటూరు గ్రామ సమీపంలో లోని ఆరోగ్యం ది సాక్రెడ్ గ్రోవ్ లో మదనపల్లి కి చెందిన సత్సంగ్ ఫౌండేషన్ వారి స్వస్థ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించిన వైద్య శిబిరంలో పెద్దకొండామారి వెంగళపల్లి చౌడేపల్లి గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వైద్య శిబిరాలు తరలివచ్చారు ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ ఆర్థోపెడిక్ ప్రసూతి వైద్య విభాగం దంత వైద్య విభాగం చెందిన డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు సత్సంగ్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ ముంతాజ్ అలీ (మధుకర్నాథ్ (శ్రీ ఎం) జన్మదిన వారోత్సవాలలో భాగంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ది సాక్రెడ్ గ్రోవ్ ఆయుర్వేద వైద్య ఫిజిషియన్ డాక్టర్ సుజాత రామచంద్రన్ తెలిపారు వైద్య శిబిరంలో దాదాపు 200 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారన్నారు వైద్య పరీక్షల్లో దంత వైద్య పరీక్షలు బీపీ షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదనపల్లి నక్కలదిన్నె వద్ద స్థాపించిన స్వాస్థ హాస్పిటల్ నందు ఉచితంగా ప్రతిరోజు అన్ని రకాల వైద్య సేవలతో అందిస్తున్నామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత రామచంద్రన్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ నరేష్ స్వాస్థ్య హాస్పిటల్ వైద్యులు ఉమేష్ అంజుమ్ కృష్ణ తేజ నిఖిల ఈశ్వరి పవన్ సిబ్బంది పాల్గొన్నారు.

పద్మావతి పార్కు అభివృద్ధికి రూ.15 లక్షలు మంజూరు

- హర్షం వ్యక్తం చేసిన కన్వీనర్ డా. టి.జనార్ధన్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలో అత్యంత అభివృద్ధి చెందుతున్న బైరాగిపట్టెడలో గతంలో టిటిడి ఏర్పాటు చేసిన పద్మావతి పార్క్ అభివృద్ధి కోసం మునిసిపల్ కార్పొరేషన్ 15 లక్షలు మంజూరు చేయడం పట్ల ఆ పార్కు వాకర్ అసోసియేషన్ కన్వీనర్ డా.టి.జనార్ధన్ హర్షం వ్యక్తంచేశారు. నారపురెడ్డి మౌర్య కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన మొదటి సమావే శంలోనే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పద్మావతి పార్క్ దుస్థితిని వివరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కన్వీనర్ టి.జనార్ధన్ వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆమె సత్వరం స్పందించి పార్కులో వాకింగ్ ట్రాక్, జిమ్, ఉద్యానవన సుందరీకరణ, మరుగుదొడ్ల ఆధునీ కరణ, ఆర్చ్ నిర్మాణం, త్రాగునీటి సౌకర్యం వంటి పలు సౌకర్యాలు కలుగజేసేందుకు మున్సి పల్ కౌన్సిల్ 7న ఆమోదించడం హర్షదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు బైరాగిపట్టెడవాసు లకు పద్మావతి పార్క్ పూర్తిగా ఆహ్లాదకరంగా వినోదాన్ని అందించేందుకు తోడ్పడ గలదని ఆశాభా వాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మేయర్ డాక్టర్ శిరీషకు, కమిషనర్ నారపరెడ్డి మౌర్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నవోదయలో 9 మరియు 11వ తరగతిలో ప్రవేశాల

దరఖాస్తుకు నవంబర్ 19 వరకు పొడిగింపు

విశాలాంధ్ర - తిరుపతి : జాతీయ స్థాయిలో జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 9వ తరగతి, 11వ తరగతి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుకు చివరి గడువు 19 నవంబర్ 2024 వరకు ఉంటుందని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్.యన్.విశ్వనాథ్రెడ్డి తెలియచేశారు. 9వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని,11వ తరగతి కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. పై తరగతులకు దరఖాస్తు చేసుకొనుటకు గాను 2024 - 2025 విద్యా సంవత్సరం నందు ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న బాల ,బాలికలు అర్హులని తెలిపారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2010 మే1 నుంచి 2012 జూలై 31 మధ్య జన్మించిన వారై ఉండాలని, ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2008 జూన్1 నుండి 2010 జూలై 31 మధ్యన జన్మించిన వారై ఉండాలని,పరీక్ష తేదీ 8 ఫిబ్రవరి 2025న ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కొరకు 8688888802 / 939997 6999 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం

విశాలాంధ్ర- తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి తిరుపతి రాయల్నగర్లోని ప్రముఖ వ్యాపారవేత్త గుణకల మురళి గృహంలో ఘనస్వాగతం లభించింది. శుక్రవారం ఎస్వీయులో యంగ్ తరంగ్ కార్యక్రమం కు హాజర య్యేందుకు వచ్చిన మంత్రి మధ్యాహ్నం గుణకల మురళి ఇంటికి అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మంత్రిని కలిశారు. ఇందులో వివిమహల్ అధినేత వి.పురంధర్ , బాలకృష్ణా రెడ్డి, చైతన్యకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు సాయి విద్యానికేతన్ విద్యార్థి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని రాజా వీధిలో ఉన్న సాయి విద్యా నికేతన్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి బాలాజీ అండర్ -17 విభాగంలో ఆంధ్ర ప్రదేశ్రాష్ట్ర టీమ్కు ఎంపికైనారు. నవంబర్ 17న హర్యానా రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరపున పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా పాఠశాలల్లో పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చైతన్య , పాఠశాల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్వీవీ దిలీప్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు తనయులు ఎస్సీవీ దిలీప్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టీఎన్ఎస్ఎఫ్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చిట్టివేలు సుకుమార్ రాయల్ నేతృత్వంలో ఎస్సీవీనాయుడు స్వగృహంలో ఈ వేడుకలు చేశారు. దిలీప్ జన్మదిన వేడుకలకు ఎస్సీవీ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్చేశారు. ఎస్సీవీ దిలీప్ కు ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఎస్సీవీ దిలీప్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం కృషి

- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర - పాకాల : పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శుక్రవారం పాకాల పంచాయతీ కార్యాలయంలో పంచాయితీ సిబ్బంది,పారిశుద్ధ కార్మికులతో నాని ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. సిబ్బంది తాము ఎదుర్కుంటున్న సమస్యలను ఎంయల్ఏ దృష్టికి తీసుకుని వెళ్లారు.పంచాయతీ కార్యాలయం లో సిబ్బంది కొరత అధికారుల దృష్టికి తీసుకువెళ్లానని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పంచాయతీల నిధులు మళ్లింపుతో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని , కూటమి ప్రభుత్వం అన్నింటిని సరిదిద్దుతూ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. పారిశుద్ధ్య కార్మికులకు ఇస్తున్న 12 వేల జీతాన్ని 14 వేల కు పెంచినట్లు చెప్పారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తానని ఎంయల్ఏ నాని హామీ ఇచ్చారు. ఇళ్ళు లేని పారిశుద్ధ్య కార్మికులకు ఎన్టీఆర్ హౌసి ంగ్ ద్వారా ఇల్లు వచ్చే విధంగా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి, జడ్పిటిసి పద్మజా రెడ్డి ఎంపీడీవో శశిరేఖ , ఈవో మోతి , టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర -ఏర్పేడు: మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని రేణిగుంట డిఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. మహిళ ల పై జరుగుతున్న అఘాత్యాల పై చైల్డ్ మ్యారేజ్ లపై గ్రామీణ ప్రాం తాల్లో గంజాయి బెల్ట్ షాప్స్ ను అరికట్టడం కోసం మండలంలోని అధికారులతో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షా సమావే శాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మహిళలపై జరుగుతున్న అఘాయి త్యాలు నేరాలకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని చెప్పారు. ఎక్కడ ఏ అఘాయిత్యాలు జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా మండలంలో లపాత్ర చాలా ముఖ్యం మైనదని ఎలాంటి సంఘటనలు జరిగినా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని రావాలనారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న ఈ చర్యలకు అధికారులు సహక రించాలని కోరారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గుర్తుతెలియని వ్యక్తులు, నేరగాళ్లు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించా లన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సౌభాగ్యం ,ఎంఈఓ ప్రేమలత, సీఐ జయచంద్ర ,ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు...

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - తొట్టంబేడు: శ్రీకాళహస్తి డివిజను పరిధిలోని శ్రీకాళహస్తి పట్టణం, శ్రీకాళహస్తి గ్రామీణం, తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ, కేవీబీపురం, ఏర్పేడు మండలాల్లో శనివారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుం దని ఆ శాఖ తిరుపతి గ్రామీణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎన్.వాసురెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదలచే శారు. రెండవ శనివారం పురస్కరించుకుని విద్యుత్ లైన్ల మరమ్మతు కోసం సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. ఈ అంతరాయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని వాసురెడ్డి విజ్ఞప్తి చేశారు.

సత్సంగ్ ఫౌండేషన్ వారి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - చౌడేపల్లి : సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీ.ఎం. జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పెద్ద కొండామరి పంచాయతీ దిసాక్రెడ్ గ్రోవ్ నందు సత్సంగ్ ఫౌండేషన్ మదనపల్లి నక్కలదిన్నె స్వాస్థ్య ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఎముకలు గర్భిణీ స్త్రీలు దంత ఫిజియోథెరపీకి సంబంధించిన 150 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణురాలు సుజాత రామచంద్రన్ ఆయుర్వే దం యొక్క విశిష్టతను వివరించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ఎం జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 2 నుంచి 10 వరకు సంస్థ నందు ఉచిత ఆయుర్వేద ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ తేజందర్ వల్లె ప్రతినిధులు వైద్యులు పాల్గొన్నారు.

శట్టిపేట వద్ద వాహనాల తనిఖీ

విశాలాంధ్ర - చౌడేపల్లి : చౌడేపల్లి పలమనేరు మార్గంలోని శట్టిపేట వద్ద పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు వాహనాల తనిఖీని నిర్వహించారు . ప్రతి టూ వీలర్ వాహన దారుడు హెల్మెట్ ధరించాలన్నారు అతి వేగం పనికిరాదన్నారు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాద న్నారు ఎవరైనా అతిక్ర మిస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం పలు వాహ నాలను తనిఖీచేశారు. ఈకార్యక్ర మంలో చౌడేపల్లి పోలీసులు పాల్గొన్నారు

టీటీడీ పాలక మండలి సభ్యునికి సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు కోటేశ్వరరావును శుక్రవారం తొట్టంబేడు టీడీపీ నేత కన్నలి ప్రతాప్ రెడ్డి దుశ్శాలువతో సన్మానించారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియచేశారు. కోటేశ్వరరావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కన్నలి ప్రతాప్ రెడ్డి కోరుకున్నారు.

వాయులింగేశ్వరుని సేవలో

టీటీడీ పాలకమండలి సభ్యుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన వాయులిం గేశ్వరస్వామిని శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు కోటేశ్వరరావు దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి టీడీపీ నాయకులు, ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానం తరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామిఅమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కార్వేటినగరంలో సంపూర్ణ పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరంలో శుక్రవారం సంపూర్ణ పారిశుద్ధ్య పనులు గ్రీన్ అంబాసిడర్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో నాగరత్నమ్మ మాట్లాడుతూ ఎలంపీడీవో చంద్రమౌళి ఆదేశాలతో పంచాయతీలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టామన్నారు. గ్రామంలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. వారంలో శుక్రవారం, మంగళవారం తప్పనిసరిగా పారిశుద్ధ్యంపై దృష్టిసారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం. ధనంజయవర్మ, పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

మొబైల్ వాడకం హానికరం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: విద్యార్థులు మొబైల్ ఫోన్ వాడకంతో ఎన్నో అనర్థాలు కలుగుతాయని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం తెలిపారు మండలంలో శుక్రవారం వేదాల శ్రీనివాసపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. వారితో కలిసి భోజనం చేసి అనంతరం సెల్ ఫోన్ ఉపయోగం వాటి వల్ల కలిగే అనర్థాలుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్ వాడకం వలన ఆరోగ్య సమస్యలు తలపుతది మొబైల్ స్క్రీన్ వలన బ్లూ లైట్ కంటి చూపు సమస్యలు కలిగిస్తుంది. పిల్లలకు ఫోన్ నుండి వచ్చే రేడియేషన్ హానికరం కలిగిస్తుంది. నిద్రలేమి, తలనొప్పి, లాంటి ఆరోగ్య సమస్యలు మొదలవుతాయన్నారు. పిల్లలు చిన్నప్పుడు నుంచి స్మార్ట్ ఫోన్ కు అలవాటు పడటంతో వారు సంగీతం వినడానికి, గేమ్ ఆడటానికి, స్నేహితులు చాట్ చేయడానికి, చదువుపై ధ్యాస లేకుండా మానసిక రోగిగా మారిపోతారు తల్లిదండ్రులు ఇది గమనించి విద్యార్థులు చేతికి మొబైల్ ఫోన్ ఇవ్వకుండా చదువుపై ధ్యాసపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా అంబారీ ఉత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కార్తీకమాసం పురస్కరించుకుని జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారికి శక్రవారం అంబారీ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లను మొదట అలంకార మండపంలో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అంబారీపై అధిష్టించి పుర విహారానికి తీసుకొచ్చారు. మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య అంబారీపై పురవీధుల్లో ఊరేగుతున్న జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అంబారీ ఉత్సవానికి ఉభయదారులుగా చెంబేడు వాస్తవ్యులు ఆబాక రంగనాయకమ్మ, ఆమె కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడాలి

చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని

విశాలాంధ్ర-పాకాల: పిల్లలకు మంచి పౌష్టికాహారం అందేలా చూడాలని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పట్టణం సత్యమ్మ గుడి వీధిలోని అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలతో ముచ్చటించారు. అంగన్వాడి కేంద్రంలో విద్యాబోధన, పిల్లలకు అందిస్తున్న ఆహారం పరిశీలించారు. ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహార పదార్థాలను పిల్లలకు సక్రమంగా అందేటట్లు చూడాలని ఆదేశించారు. చిన్నారులు ఆడుతూ పాడుతూ విద్య అభ్యసించే విధంగా వారికి విద్యను బోధించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి వంటగది, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ లేక ఇబ్బంది పడుతున్నట్లు సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

దైవ క్షేత్రాలకు బస్సులు నడుపుతాం.. సద్వినియోగం చేసుకోండి

డిపో మేనేజర్ సుధాకర్

విశాలాంధ్ర-పుంగనూరు: కార్తీక సోమవారం మూడో వారం రోజున అలాగే నాలుగో వారం రోజున ఈనెల 17వ తేదీ 24వ తేదీ పుంగనూరు ఆర్టీసీ డిపో నుండి ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు శ్రీశైలం యాగంటి ఆలయాలకు బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. ఒక్కొక్కరికి పెద్దలకు 1300 రూపాయలు పిల్లలకు 700 రూపాయలు ధర నిర్ణయించడం జరిగినదని ఆయన తెలియజేశారు. అదే విధంగా ఈనెల 18వ తేదీ 25వ తేదీ కర్ణాటక రాష్ట్రంలోని కోటిలింగాలు బంగారు తిరుపతి కోరడమలై వినాయక స్వామి దేవాలయం ముల్బాగల్ ఆంజనేయస్వామి దేవాలయాలకు కూడా బస్సులు నడుపుతున్నామని వీటి ప్రయాణ చార్జీలు పెద్దలకు 350 పిల్లలకు 200 నిర్ణయించడం జరిగిందని ఈ దైవ క్షేత్రాలకు వెళ్లాల్సిన వారు ఏపీఎస్ఆర్టీసీ ఆన్‌లైన్ ద్వారా గానీ నేరుగా గానీ టికెట్స్ బుకింగ్ చేసుకోవచ్చని తెలియజేశారు. నియోజవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉపాధి హామీ పథకం నిధులతోనే పల్లెలు అభివృద్ధి

సామాజిక తనిఖీ ప్రజావేదికలో పిడి శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర-సత్యవేడు: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతోనే పల్లెలు అభివృద్ధి చెందుతున్నట్టు తిరుపతి జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ గుర్తు చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన ఉపాధి ప్రోగ్రామ్ అధికారి కృష్ణయ్య పర్యవేక్షణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మంజూరు అవుతున్న నిధులను కేవలం కూలీలకే గాక పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు వినియోగిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే నేడు సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు, పక్కా గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, స్మశాన వాటికల అభివృద్ధి వంటి వాటి కూడా ఉపాధి నిధులను ఖర్చు పెడుతున్నట్టు వివరించారు. ఉపాధి హామీ పథకం అమలలో సత్యవేడు మండలం అగ్రగామిగా ఉందన్నారు. తదనంతరం 28 పంచాయతీలలో ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం జరిపిన పరిశీలన నివేదిక అంశాలను ఎస్ఆర్పి వెంకయ్య ఆధ్వర్యంలో డిఆర్పీలు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఒక లక్ష 65 వేల 153 రూపాయలు దుర్వినియోగం అయినట్టు బట్టబయలయ్యాయి. ఇందులో ఫోటోలు చూపకపోవడం,మాస్టర్ కొలతల వ్యత్యాసం, నామఫలకాలు లేకపోవడం వంటికి సంబంధించి ఒక లక్ష 7వేల 501 రూపాయల రికవరీ చేయడానికి పిడి ఆదేశించగా, 54 వేల రూపాయలు జరిమానా విధించారు. దీంతోపాటు ఆర్డబ్ల్యూఎస్ పనుల గోల్మాల్లో 3652 రూపాయల రికవరికి కూడా ఆదేశించారు. ఈ క్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు,ఆశ వర్కర్లకు పనులు కల్పిస్తూ ఉపాధి పనుల బిల్లులు చెల్లించడంతో పివిపురం ఫీల్డ్ అసిస్టెంట్ ధనుంజయను సస్పెండ్ చేస్తూ ఆయన వద్ద నుంచి 48 వేల రూపాయలను రికవరీ చేయాల్సిందిగా ఉపాధి హామీ పీడీ శ్రీనివాస ప్రసాద్ ఆదేశించారు. దీంతోపాటు ఒకరికి బదులు మరొకరైన గర్భవతులు, బాలింతలు ఎనిమిది మందికి పనులు కల్పించి బిల్లులు ఇవ్వడంతో సిరణంబూదూరు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శేఖరును కూడా సస్పెండ్ చేశారు. కాగా ఉపాధి హామీ పథకంలో కూలీలకు పనులు కల్పించి నిర్దేశత లక్ష్యాన్ని సాధించిన మదనంజేరి ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజును ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు సాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిడి ప్రేమ్ కుమార్, సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ భాను ప్రకాష్ ఉపాధి హామీ ఇంజనీర్ సుమలత, టెక్నికల్ అసిస్టెంట్లు మనోహర్, మహేష్, సిసిందర్ పంచాయతీరాజ్ విస్తరణాధికారి తరుణాక్ష రెడ్డి, సర్పంచులు శేఖర్, జయ, జనసేన మండల అధ్యక్షులు రూపేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రం విద్యుత్తును వినియోగిస్తున్న ప్రైవేటు వ్యక్తి

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని కుమ్మరి గుంట గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన విద్యుత్తును పక్కనే ఉన్న ఒక ప్రైవేట్ వ్యక్తి తమ ఇంటికి వాడుకోవడంతో ప్రభుత్వంపై భారం పడుతున్నదని స్థానికులు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు ట్రాన్స్‌కో అధికారులకు, అంగన్వాడీ కేంద్రం సూపర్వైజర్ కు ఫిర్యాదు చేసినా తొలగించకుండా మీనమేషాలు లెక్కిస్తున్నార న్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు దీనిపై చర్యలు చేపట్టి అంగన్వాడీ కేంద్రం నుండి ప్రైవేటు వ్యక్తి వాడుతున్న విద్యుత్తును తొలగించాలని కోరుతున్నామన్నారు.

సంతలో దీపాలు ఏర్పాటు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: సంతా మా ఊరి సంతా.. వారానికోసారి జోరుగా సాగేటి సంతా మా ఊరి సంతా.. అన్నట్లుగా గ్రామీణ ప్రాంతాల్లో వారాంతపుసంత లకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తున్నది. ఎక్కడ సంత ఉంటే అక్కడ నిత్యావసరాలు, వస్తువులు విక్రయిస్తూ ఎంతో మంది ఉపాధి పొందుతున్నారు. వ్యాపారస్తులకు గది అడ్వాన్స్, అద్దె వ్యాపార వాణిజ్య పన్నులు, విద్యుత్ బిల్లుల భారం లేకపోవడంతో చాలామంది వ్యాపారులు వారాంతపు సంతలకే మొగ్గు చూపుతున్నారు. ప్రజలకు కూడా దూరభారంతోపాటు వ్యయప్రయాసలకు ఇక్కడే కొనుగోలు చేస్తున్నారు. మండల కేంద్రంలో జరిగే వారపుసంతలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం ఆదేశాలతో ఉపసర్పంచ్ కేఎం రాజ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా ప్రతి వారం జరిగే సంత లో సాయంత్రం వేళ విద్యుత్ దీపాల సమస్య ఉండడంతో ఉప సర్పంచ్ వ్యాపారస్తులకు అనువుగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. వ్యాపారస్తులు దీంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

స్కై ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఎల్లో కలర్స్ డే

విశాలాంధ్ర-పాకాల: స్థానిక పట్టణంలోని స్కై ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో శుక్రవారం ఎల్లో కలర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు పసుపు రంగు వేషధారణలో స్కూల్ కి హాజరయ్యారు. పసుపు రంగు పూలు, పండ్లు, కూరగాయలు గురించి విద్యార్థులు ప్రసంగించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ పాలకూరి నాగేంద్ర పసుపు రంగు యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు టీచర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం మండల పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో 9 గంటల నుండి ఒంటిగంట వరకు మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని విద్యుత్తు ఏడిఈ చంద్రబాబు ఏఈ రామ్మూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు ఇందుకు సహకరించాలని కోరారు. సబ్ స్టేషన్‌లో మరమ్మతులు పూర్తయిన వెంటనే విద్యుత్తు పునరుద్దరణ జరుగుతుందని వినియోగదాలకి తెలియజేశారు.

బెంగళూరుకు ఆర్టీసీ సర్వీసులపై డిఎంను అభినందించిన పిపిఎస్

విశాలాంధ్ర-పలమనేరు: వారాంతపు దినాల్లో పలమనేరు నుండి బెంగళూరు నగరానికి రాకపోకలు సాగించడానికి విపరీతమైన రద్దీ ఉన్న దృష్ట్యా, పలమనేరు ప్రాంత వాసులు పడుతున్న కష్టాలను తీర్చే క్రమంలో భాగంగా, స్థానిక శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి సహకారంతో శుక్ర, శని, ఆది, సోమవారాల్లో పలమనేరు నుండి బెంగళూరుకు కొత్తగా బస్సు సర్వీసులు నడపడాన్ని స్వాగతిస్తూ పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు స్థానిక ఆర్టీసీ డిపో నందు డిపో మేనేజర్ టీకే స్వామిని కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం పిళ్ళై, కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ కార్తీక సోమవారాల్లో రద్దీ దృష్ట్యా చుట్టుపక్కల ఉన్న శైవ క్షేత్రాలకు కూడా పలమనేరు డిపో ద్వారా ప్రత్యేకంగా సర్వీసులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారన్నారు.పలమనేరు ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన ప్రయాణం చేసి పలమనేరు డిపో పటిష్ఠతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపురం సీతారామయ్య, విజయ్ కుమార్, దొరస్వామి, దవనముని, తదితరులు పాల్గొన్నారు.

యల్లంపాటి కోటేశ్వరబాబుకు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబును శుక్రవారం తెలుగుదేశం పార్టీ నేతలు కన్నావరం హరిబాబు, వంకాయల సిద్ధులయ్య దుశ్శాలువతో సన్మానించారు. కోటేశ్వరబాబుకు కలియుగ దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి చిత్రపటం అందజేసి శుభాకాంక్షలు తెలియచేశారు. కోటేశ్వరబాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు కోరుకున్నారు.

మహిళా సంఘ సభ్యులను అక్షరాస్యులుగా చేద్దాం

ఎంపీడీవో సురేంద్రనాథ్

విశాలాంధ్ర-తొట్టంబేడు: వెలుగులో సంఘ సభ్యులుగా ఉన్న మహిళలను అక్షరాస్యులుగా చేద్దామని తొట్టంబేడు ఎంపీడీవో సురేంద్రనాథ్ సూచించారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం వయోజన విద్యా వలంటీర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సురేంద్రనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తొట్టంబేడు మండల పరిధిలో వెలుగు మహిళా సంఘాల్లో 340మంది నిరక్షరాస్యులను గుర్తించామన్నారు. వయోజన విద్య ద్వారా వీరిని అక్షరాస్యులు చేయడానికి 34మంది వలంటీర్లను నియమించామన్నారు. వలంటీర్లు వీరికి ప్రతి రోజూ సాయంత్రం రెండు గంటల పాటు చదువు నేర్పాల్సి ఉంటుందన్నారు. అఆలతో మొదలుకుని సెల్ ఆపరేటింగ్ చేసే వరకు వీరికి నేర్పించాలన్నారు. వయోజన విద్య ద్వారా చదువు నేర్చుకున్న వారికి వచ్చే ఏడాది మార్చి నెలలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులు అయిన సర్టిఫికెట్లు అందచేస్తామన్నారు. వెలుగు సంఘ సభ్యులకు సమాజంపై అవగాహన కల్పించడం, మోసాల నుంచి బయట పడటం కోసమే వారిని అక్షరాస్యులు చేస్తున్నామని ఎంపీడీవో సురేంద్రనాథ్ ఈ సందర్భంగా చెప్పారు. మహిళా సంఘ సభ్యులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు భాస్కర, భారతి, సూపరింటెండెంటు మధుసూదన రెడ్డి, వెలుగు ఏరియా కో-ఆర్డినేటరు వనజాక్షి, ఏపీఎం గురుమూర్తి, సీసీలు, వలంటీర్లు పాల్గొన్నారు.

డిజిటల్ నెట్వర్కింగ్ మోసాల పట్ల అప్రమత్తత అవసరం

సైబర్ నేరాలు అవగాహన సదస్సులో సైబర్ క్రైమ్ అధికారి నరసింహారావు

విశాలాంధ్ర-సత్యవేడు: డిజిటల్ నెట్వర్కింగ్లో చోటు చేసుకుంటున్న మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి సైబర్ క్రైమ్ అధికారి నరసింహారావు స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాయుడు అధ్యక్షతన సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ అధికారి నరసింహారావు మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటర్నెట్ జీవితంలోని అన్ని అంశాలను తాకుతుందన్నారు. అదే సమయంలో శక్తివంతమైన సైబర్ దాడులు పెరిగిపోవడం ఆందోళనకరమన్నారు. ఈ నేపథ్యంలో డిజిటల్ జీవితాలను నిర్వహించడంలో చిన్న లోపం చోటు చేసుకుంటే సైబర్ నేరగాళ్లకు తలుపులు తెరిచినట్లే అవుతుందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ తరగతుల్లో కనిపించే సైబర్ నేరాలు గేమింగ్,సోషల్ మీడియాలో కంటెంట్‌ను అప్‌లోడ్ చేయడం, షాపింగ్ వెబ్‌సైట్‌లు, ఫేక్ న్యూస్, డేటింగ్ యాప్‌లు పట్ల అప్రమత్తంగా ఉండకపోతే మోసానికి గురయ్యే ప్రమాదం లేకపోలేదు అన్నారు. అందువల్ల సైబర్ సెక్యూరిటీపై సమాజంలోని అన్ని వర్గాల వారికి అవగాహన అవసరమన్నారు. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో, హాట్‌స్టార్ మొదలైన వినోదం కోసం తమ మొబైల్ ఫోన్‌లు ఓవర్ ది టాప్ ప్లాట్‌ఫారమ్‌లను యాక్సెస్ చేసే వారందరికీ మరింత అవగాహన దీనిపై పెంచుకోవాలన్నారు. ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్, వాట్సాప్ వంటివి ఉపయోగిస్తున్నప్పుడు ఎవరు పడితే వారితో చాటింగ్ చేసుకోవడం భవిష్యత్తులో మోసానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల 10 సంఖ్యల కన్న అధికంగా ఉన్న సంఖ్యతో వారి వారి అకౌంట్లను సేఫ్ జోన్లో ఉంచుకోవాలన్నారు. తరచూ పాస్వర్డ్ని కూడా మార్చుకోవాలి అన్నారు. అలాగే తరచూ వాట్సాప్ లోకి వచ్చే లింకులను క్లిక్ చేయొద్దు అన్నారు. తెలియని లింకులను క్లిక్ చేస్తే వైరస్ ప్రవేశించి మొబైల్ లోనే సమాచారం అంతా సైబర్ నేరగాళ్లకు అందుతుందన్నారు. సీఐ మురళినాయుడు మాట్లాడుతూ మహిళలు వేధింపులకు గురి అవుతున్న, సైబర్ ప్రమాదంలో పడ్డ తక్షణమే సైబర్ క్రైమ్ వెబ్సైట్లోకి వెళ్లి నేరుగా ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు. ఈ అవగాహన సదస్సులో సత్యవేడు, వరదయ్యపాలెం, నాగలాపురం ఎస్ఐలు రామస్వామి, మల్లికార్జున్, సునీల్, బాలికల గురుకుల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వసుంధర, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లింగాపురంలో హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్

విశాలాంధ్ర-పెద్దపంజాణి: ఆన్లైన్ కార్యక్రమాన్ని ఎంపీడీవో బాలాజీ తనిఖీ చేశారు. అన్ని గ్రామాలలో గృహాల జియో టాగింగ్ కార్యక్రమం జరుగుతోంది. యూనిక్యూ డిసేబులిటీ ఐడి కార్డులు ప్రత్యేక ప్రతిభావంతులకు అందరి వద్ద ఉన్నాయా లేదా అని సర్వే కూడా సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక ప్రతిభావంతులకు యూడి ఐడి కార్డులు లేనిచో, ఆధార్ కార్డు సదరన్ సర్టిఫికేట్ ఫోటో ఇతర వివరాలతో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని సచివాలయ ఉద్యోగస్తులు ఎక్కడికక్కడ నిర్వహిస్తున్నారు. ఈ రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాత వారికి యూడి ఐడి కార్డు అనంతరం డౌన్లోడ్ అవుతుంది. ఎంపీసీఐ ద్వారా ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలతో అనుసంధానం చేస్తూ లింక్ చేసుకోవలసిందిగా గ్రామస్తులకు సచివాలయ సిబ్బంది సూచిస్తున్నారు.

10 నుంచి జీ తెలుగు సింగింగ్ షో సరిగమప సీజన్ 16

విశాలాంధ్ర-తిరుపతి: తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మ్యూజికల్ రియాలిటీ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10 నుండి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటల నుంచి 10 గంటల వరకు జీ తెలుగులో ప్రసారం కానుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ సీజన్కి సంగీత దిగ్గజాలు కోటి, ఎస్పీ శైలజ, కాసర్ల శ్యామ్తో ఈ సీజన్ ఉత్తేజకరమైన ప్రదర్శనలు, మనసును హత్తుకునే పాటలతో సంగీత ప్రియులకు మరింత వినోదం పంచబోతోందన్నారు. ప్రతి కంటెస్టెంట్ తమ ఆకట్టుకునే ప్రదర్శనలతో తెలుగు ప్రేక్షకులకు ఫేవరెట్గా మారుతున్నారన్నారు. ఔత్సాహిక గాయకులు తదుపరి సింగింగ్ సెన్సేషన్ టైటిల్ కోసం పోటీ పడుతుండటంతో థ్రిల్లింగ్ కాంపిటీషన్లు, మరచిపోలేని క్షణాలను అందిస్తూ ప్రతి వీకెండ్ను మరింత స్పెషల్ చేస్తోందన్నారు. ఆదివారం అంతులేని వినోదం అందించే ఉద్దేశంతో జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రసార సమయాన్ని మరింత పెంచిందన్నారు. శ్రోతల మనసును తాకే సంగీతంతోపాటు చక్కని వినోదం అందించే లక్ష్యంతో వస్తున్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటలకు, తప్పక చూడలన్నారు.

ఏడు గంగమ్మల ఆలయ మహా కుంభాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏడు గంగమ్మల ఆలయ మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం శుక్రవారం శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో ముక్కంటి ఆలయ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం నందు వెలసియున్న ఏడు గంగమ్మల అమ్మవారి ఆలయ మహా కుంభాభిషేక కార్యక్రమం శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాపిరెడ్డి ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు పురపాలక సంఘము

ఆర్.ఓ.సి. నెం:1578/ఎ1/2015 తేది.08.11.2024

బహిరంగ వేలం నోటీసు

పుంగనూరు పురపాలకసంఘ పరిధిలోని మునిసిపల్ ప్రైవేటు బస్టాండ్ ఎటిఎం వద్ద గల ఆరు ఖాళీ స్థలములను నెల సరి అద్దె లీజు ప్రాతిపదికన ఇచ్చుటకు సోమవారము అనగా తేది.18.11.2024న ఉదయం 11o30 గంటలకు పురపాలకక సంఘ కార్యాలయం నందు బహిరంగ వేలము నిర్వహించబడును. వేలములో పాల్గొనదలచిన వారు దిగువ కనబరచిన విధంగా సాల్వెన్సి సర్టిఫికేట్ మరియు పాటలో పాల్గొనుటకు ప్రారంభపు డిపాజిట్ డి.డి. రూపంలో గాని మునిసిపల్ కార్యాలయం నందు చెల్లించి రసీదు సమర్పించవలెను.

వరుస నెం.	మునిసిపల్ ప్రైవేటు బస్టాండ్ వద్ద గల ఖాళీ స్థలముల కొలతలు వివరములు	గుత్తకాలము	దాకలు పరచవలసిన మోతుబరి సర్టిఫికేట్	పాటలో పాల్గొనుటకై చెల్లించవలసిన డిపాజిట్
1	6 ఖాళీ స్థలములు - ఒక్కొక్కటి 10×10 అడుగులు	3 సం.లు	రూ.50,000/-	రూ.50,000/-

గమనిక: ఇతర వివరములకు మరియు షరతులు కార్యాలయము పనిచేయు వేళలో రెవిన్యూ ఇన్‌స్పెక్టరు/రెవిన్యూ అధికారి వారిని సంప్రదించగలరు.

కమిషనరు
పుంగనూరు పురపాలక సంఘము

సంఘమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: వెలుగు పరిధిలో పనిచేస్తున్న సంఘమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం నేతలు డిమాండు చేశారు. ఎన్నికల హామీలను నెరవేర్చాలంటూ తొట్టంబేడు తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం సంఘమిత్రలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకుడు గెడి వేణు మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడేళ్ల కాల పరిమితి జీవోను రద్దు చేయాలని కోరారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా వెలుగు శాఖలో పనిచేస్తున్న 28 వేల మంది సంఘమిత్రల జీవితాలు రోడ్డున పడతాయని ఆవేద వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల బకాయిని విడుదల చేయాలని కోరారు. సంఘమిత్రల ఉద్యోగ భద్రత కోసం హెచ్ఎర్ పాలసీ అమలు చేయాలని... గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండు చేశారు. జెండర్ పేరుతో పురుష సంఘమిత్రల తొలగింపులకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఇప్పటికే తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. సంఘమిత్రలపై రాజకీయ వేధింపులు లేకుండా చూడాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దారు మధుసూదన్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, పలువురు సంఘమిత్రలు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రయోగాలు పట్ల ఆసక్తి పెంచుకోవాలి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ధూర్జటి నగర్ ప్రాంతంలో ఏర్పాటైయున్న నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నేషనల్ లెవెల్ ప్రాజెక్ట్ ఎక్స్పో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ నమూనాలను నారాయణ కళాశాలల డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ ప్రిన్సిపల్ రవి ప్రసాద్ నాయుడుతో కలిసి పరిశీలించి, వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ ప్రాజెక్టు నమూనాలను చూసేందుకు పట్టణంలోని బాలాజీ, స్వర్ణాంధ్ర భారతి, డిఆర్‌డబ్ల్యు, కళాశాల నుండి విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులను కేవలం క్లాస్ రూములకే పరిమితం చేయకుండా, వారిని కొత్త పరిజ్ఞానం రూపొందించడంలో ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ ఎక్స్పోలో విద్యార్థులు రూపొందించిన అనేక రకాల నమూనాలకు కావలసిన గైడెన్స్‌ను కళాశాల తరఫున అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ విశ్వక్సేనారెడ్డి, ప్రాజెక్ట్ కన్వీనర్ నీరజ రెడ్డి, ఏవో కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతుల దృష్ట్యా నేడు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలంలో రెండో శనివారం అయినందువలన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు అన్ని సబ్‌స్టేషన్లు మరమ్మతులు ఉన్న దృష్ట్యా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సురేష్ బాబు తెలిపారు. కావున రైతులు మరియు గృహ విద్యుత్ వినియోగదారు సహకరించాలని ఏఈ తెలియజేశారు.

తెదేపా సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర-గుడిపాల: చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగుదేశం, కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టి ఎన్నికల్లో అపూర్వ విజయాన్ని కట్టబెట్టారని.. ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలన్నారు. తెదేపా పార్టీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని ప్రజలకు వివరించి పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. రూ.100 చెల్లించి తెదేపా సభ్యత్వం తీసుకోవడం ద్వారా రూ.5 లక్షల వరకు బీమా సౌకర్యం, సాధారణ మరణానికి రూ.10 వేలు మట్టి ఖర్చులు వస్తాయనే విషయాన్ని వివరించాలన్నారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రస్థాయిలో చిత్తూరు నియోజకవర్గంను మొదటి వరుసలో నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు పార్టీ శ్రేణులు సభ్యత్వ నమోదు చేపట్టాలని కోరారు.

600 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలం లోని రాసనపల్లి అటవీ ప్రాంతంలో గుడిపాల ఎస్సై రామ్మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసు సిబ్బంది కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో సారాయి కాచడానికి సిద్ధపరచిన 600 లీటర్ల నాటు సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ వెల్లడించారు. మండల పరిధిలో సారా తయారీ, గంజాయి విక్రయాలు ఇతర శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా వారిని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శుక్రవారం వెప్పాల మాని చేను పంచాయతీ పిల్లారి కుప్పం గ్రామంలో మద్యం అమ్ముతున్న హెచ్.లోకేష్ 180 విఎస్‌ఓపి బాటిల్లను పట్టుకున్నారు. అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గుడిపాల మండలాన్ని సారా రహిత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో రాణించిన ప్రభుత్వ డిగ్రీ మహిళ కళాశాల విద్యార్థినులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎస్వీయూ విశ్వావిద్యాలయ అంతర కళాశాల క్రీడా పోటీలలో శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ మహిళ కళాశాల విద్యార్థినులు తమ ప్రతిభను చాటాను. ఈ నెల 5, 6 తేదీలలో జరిగిన అంతర కళాశాల క్రీడా పోటీలలో బాల్ బాడ్మింటన్ విభాగంలో ప్రథమస్థానం సాధించారు. అదేవిధంగా టెన్నిస్ డబుల్స్ విభాగంలో ద్వితీయ రన్నర్స్‌గా రాణించారు. చెస్ విభాగం లో మూడు, నాలుగో స్థానం లు కైవసం చేసుకున్నారు. బాల్ బాడ్మింటన్‌లో ఈశ్వరి, స్వప్న, సంగవీ, సునీత, సౌజన్య, ఉమా, శ్రీకవి, లక్ష్మీదేవి, టెన్నిస్‌లో టెన్నిస్ (డబుల్స్)లో స్వప్న, ఉమా, చెస్‌లో మౌలిక, రాణి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ప్రభుత్వం డిగ్రీ మహిళ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ క్రిడాకారులు కు అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఫిసికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పిడి నరసింహరావుకి అభినందనలు తెలుపుతూ కళాశాల విద్యార్థులను ఈ విధంగా క్రీడాలో ప్రోషాహిస్తూ క్రీడాల పట్ల అవగాహనా ఉపయోగలు శారీరక. మానసిక దృఢత్వంనికి క్రీడలు యంతో ఉపయోగకరం అని విద్యార్థులు అన్ని రంగాలలో ముందంచులో ఉండాలని నరసింహారావు చేస్తున్న ప్రోత్సాహాన్ని ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు. బాల్ బాడ్మింటన్ ప్రెసిడెంట్ సి. వెంకటస్వామి (అడ్వకేట్) కాలేజీ సిపిడిసి మెంబెర్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-తడ: మండల పరిధిలోని ఆక్కంపేట ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల కు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శుక్రవారం మధ్యాహ్నం ఎంఈఓ 2 మల్లికార్జున రావు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి పిల్లలకు భోజనాన్ని రుచి చూసి వడ్డించి పిల్లలతో పాటు సహపంక్తిగా భోజనం చేసారు. భోజన వండే నిర్వాహకులకు ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు అందించారు.

చినబాబు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన టిడిపి శ్రేణులు

విశాలాంధ్ర-పుత్తూరు: చిత్తూరు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి, టీడీపీ సీనియర్ నాయకులు, గతంలో ముద్దన్నకు.. నేడు భానన్నకు చేదోడుగా నిలుస్తున్న నల్లపనేని మురళీమోహన్ చినబాబు పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ చినబాబు కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులతో భవిష్యత్తులో మరెన్నో పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు, ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, పట్టణ తెలుగు రైతు అధ్యక్షులు ఎల్లంటి బాబు నాయుడు, లియోన్ జ్యూస్ ఫ్యాక్టరీ అధినేత గడ్డం లోకాద్రి నాయుడు, టీడీపీ నాయకులు మల్లారపు రమేష్, బి.ఆర్.మురళీకృష్ణ, నైనేరి విక్కీ రాయల్, ఇ.సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ ఈవో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి నారాయణ గిరి షెడ్లను శుక్రవారం వేకువజామున ఆకస్మిక తనిఖీ చేశారు. యాత్రికులకు భోజన, పాలు సకాలంలో అందుతున్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. శ్రీవారి సేవకులు భక్తులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. చలికాలం కావడంతో వేడి పాలు నిరంతరాయంగా అందజేయాలని అధికారులను ఆదేశించారు. తగిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేటట్లుగా చూడాలన్నారు. వైకుంఠ క్యూ కాంప్లెక్స్-2లో వేచి ఉన్న భక్తులకు వీలైనంత త్వరగా దర్శనం చేయిండానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ద్విచక్ర వాహనం, కారు ఢీ.. ఒకరు మృతి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని ఒకరు మరణించగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన పెద్దపంజాణి మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు గంగవరం మండలం నడుంపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ కుమారుడు లక్ష్మీనారాయణ (30), పలమనేరు టౌన్ అస్గర్ కుమారుడు అప్సర్ (19) ఇద్దరు కలిసి మదనపల్లికి వెళ్లి ఆసుపత్రిలో చూపించుకొని తిరిగి పలమనేరుకు వస్తుండగా పెద్దపంజాణి మండలం తులసమ్మ గుడి క్రాస్ వద్దకు రాగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొని లక్ష్మీనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన అప్సర్‌ను 108 వాహనంలో పలమనేరుకు తరలించారు. లక్ష్మీనారాయణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పెద్దపంజాణి పోలీసులు తెలిపారు. పెద్దపంజాణి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాధారణ సర్వసభ సమావేశంలో సమస్యల వెల్లువ

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన సాధారణ సర్వసభ సమావేశంలో అనేక రంగాలలో గల సమస్యలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా గుడిపాల మండలంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో అనేకమంది విద్యార్థిని విద్యార్థులు మారుమూల గ్రామాలు నుండి వస్తున్న విద్యార్థులకు బస్సు సౌకర్యం లోపించడంతో విద్యార్థినిలు పాఠశాలకు హాజరు కాలేక విద్యనభ్యసించలేక మధ్యలోనే వదిలేసిన విద్యార్థులు ఎంతో మంది ఉన్నారు. ఇక ఆర్ అండ్ బి వ్యవస్థ పత్తా లేదు, జాతీయ రహదారి నరహర పేట నుంచి వేలూరు జాతీయ రహదారి మరింత ప్రమాదకరం దయనీయంగా ఉన్నా వరుస పత్రిక కథనాలు వెలువెత్తుతున్నా స్పందించని సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుంతలు పూడ్చడం కార్యక్రమంలో నైనా రోడ్లు మరమ్మతు చేయించాలని పానాటూరు సంబంధించిన మొగిలి రెడ్డి ప్రసంగించారు. ఇక బెంగుళూరు-చెన్నై జాతీయ రహదారి పనులు గత ఆరు సంవత్సరముల నత్త నడకలో నడుస్తున్న తరచూ ప్రమాణాలు జరుగుతున్న రోడ్ల పనులు వేగవంతం చేయలేక పోతున్నారు. ఇక మండల పరిధిలో సర్వీస్ రోడ్లు లేక వాహన చోదకులకు తప్పని చలాన్ల తిప్పలు, సర్వీస్ రోడ్లు పూర్తిగా చిన్న చిన్న దుకాణాలకు కబ్జాలై వాహన చోదకులు విసిగిపోతున్నారు. మండలంలో కొన్ని పంచాయతీలలో సర్పంచుల పనితీరు బాగాలేకున్నా త్రాగునీటి వసంతలు శూన్యం. కనీసం త్రాగునీటి ట్యాంకులను శుభ్రపరిచే దాఖలాలు కూడా లేదు. కొన్ని పంచాయతీలలో మురికి కాలువలు శుభ్రం చేయక దోమలతో గ్రామస్తులు విసిగిపోతున్నారు. కొండచిలువలు గ్రామాలపై సంచరించే వైనంపై భయభ్రాంతులతో ప్రజలు సకాలంలో స్పందించని అధికారులు, ఇక నాణ్యత లేని కళ్ళు దుకాణాదారులు కల్తీకల్లుని అమ్మి ప్రజల ఆరోగ్యాలతో చలగాటమాడుతున్న దుకాణదారులు అప్రమత్తం కాని ఎక్సైజ్ శాఖ. ఇలాంటి సమస్యలు చెబుతూ పోతే కోకోనలుగా ఉన్నాయి మండలంలో ప్రజలు గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్యన పెద్దగా వ్యత్యాసం కనిపించలేదని విసుగెత్తిపోతున్నారు. ఇకనైనా ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు స్పందించి పై సమస్యలను నివృత్తి చేయాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివరాజన్, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, ఎస్సై రామ్మోహన్, విద్య, వైద్య, విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ కమిటీ మెంబర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

ఉచిత హెల్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం దామలచెరువు పంచాయతీ పత్తిపాటివారిపల్లిలో మహాప్రస్థాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ కేర్ సెంటర్‌ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శుక్రవారం ప్రారంభించారు. ఉచిత భోజనశాల, రిహాబిలిటేషన్ సెంటర్‌కు భూమి పూజ చేశారు. హెల్త్ ఏటియం మిషన్ ట్రైల్ రన్‌ను ప్రారంభించారు. ముందుగా పత్తిపాటివారిపల్లి గ్రామానికి విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి ట్రస్ట్ సభ్యులు, స్థానిక గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని ట్రస్ట్ సభ్యులతో కలసి ఉచిత డయాగ్నోస్టిక్ హెల్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటి సారిగా చంద్రగిరి నియోజకవర్గంలో మహాప్రస్థానా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డయాగ్నోస్టిక్ హెల్త్ ఏటీఎం హెల్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభించామని పులివర్తి నాని తెలిపారు. హెల్త్ ఏటియం మెషిన్ ట్రైల్ రన్‌ను ప్రారంభించారు. పేదలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజా రెడ్డి టిడిపి నాయకులు లక్ష్మీపతి నాయుడు, కోటీశ్వర నాయుడు, కుమారస్వామి నాయుడు, రఘునాథ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన

విశాలాంధ్ర-తడ: దేశంలో సైబర్ నేరస్థుల ద్వారా జరిగే సైబర్ నేరాలు, సైబర్ సెక్యూరిటీ మరియు మహిళలపై జరిగే అగాయిత్యాలు, ట్రాఫిక్ నియంత్రలపై తడ మాంబట్టు సెజ్ లోని ఇన్విక్రూన్ ఇండియా పరిశ్రమలోని మహిళలకు సూళ్ళూరుపేట సిఐ మురళీకృష్ణ అవగాహనా సదస్సు నిర్వహించారు. శుక్రవారం పరిశ్రమ ఆవరణం లో నిర్వహించిన అవగాహనా సదస్సులో సైబర్ నేరాల పట్ల మహిళలు జాగ్రత్తలు, మహిళల పై చిన్న చూపు, పసిపిల్లల పై జరిగే అగాయత్యాలను ఎలా ఎదుర్కోవాలి అనే దానిపై సూచనలు జాగ్రత్తల గురించి వివరించారు ఈ కార్యక్రమం లో సుమారు 200 మంది మహిళాకార్మికులు పాల్గొని వారి సందేహాలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిఐ తో పాటు తడ ఎస్ఐ కొండపనాయుడు పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

పుత్తూరులో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని, పుత్తూరు మండలం, రూరల్ ప్రాంతాల్లో, మరమ్మతులు మరియు చెట్లు కొట్టుట పనుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడి శంకరయ్య అర్బన్ ఏఈ జై సాయి రూరల్ ఏఈ రవి కుమార్ తెలిపారు. అందువల్ల ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మూడు కార్లు రెండు లారీలు ఢీ.. తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలంలోని పెన్నేపల్లి గ్రామం వద్ద ఉన్న అరవింద్ అపార్ట్మెంట్ సమీపంలో నేషనల్ హైవేపై శ్రీ కాళహస్తి వైపు నుండి నాయుడుపేట వైపు వస్తున్న టిప్పరు వేగంగా వెళుతూ స్లో సిగ్నల్ వేయకుండా పక్కకు రావడంతో వెనుక వైపు నుండి కారు వస్తుండగా లారీని ఢీకొట్టడం జరిగింది. ఓ మహిళ పుత్తూరు నుండి విరిగిన కాలుకు వైద్యం చేయించుకుని తిరిగి వస్తుండగా అదుపుతప్పి ముందు వెళ్తున్న టిప్పను వెనుక నుండి ఢీకొనట్టుతో విరిగిన కాలి మరలా విరిగి కారు డ్రైవరు, మహిళలు ఇద్దరూ స్పృహ కోల్పోవడంతో సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని వారిని ప్రైవేట్ అంబులెన్స్ లో హాస్పిటల్ కి తరలించే క్రమంలో నాయుడుపేట వైపు నుంచి వెళుతున్న వాటిని పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేస్తూ ఉండగా లారీని మరో కారు ఢీ కొట్టుకొని ముందు వెళ్తున్న కంటైనర్ను కారును ఢీకొనడం ఎనుకునుండి కారును ఢీ నుజ్జునుజ్జైన కారులోఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి, ఇలా మూడు కార్లు రెండు లారీలు ఢీకొని చుట్టుపక్కల ప్రజలను భయభ్రాంతులకు గురిచేసాయి అయినప్పటికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో చుట్టుపక్కల ఉన్న వారు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గురైన వారునేరుగా నెల్లూరులోని నారాయణ హాస్పిటల్ వెళ్లినట్లు సమాచారం.

ఎన్‌పిసిఐకి ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపల్ పరిధిలో వున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా పొందుతున్న సంక్షేమ పథకాల లబ్ధిదారులు బ్యాంక్ లేదా పోస్ట్ ఆఫీస్‌ల ఖాతాలను కొనసాగించడానికి ప్రతీ ఒక్కరు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ తెలిపారు. ఎన్‌పిసిఐతో ఆధార్ అనుసంధానం చేసుకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు మీ అకౌంట్లోపడతాయన్నారు. అందువల్ల ఎన్‌పిసిఐకి లబ్ధిదారులు వారి ఆధార్ కార్డును అనుసంధానం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

చిత్తూరులో వైసీపీ నేతపై దాడి

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు నగరంలో వైసీపీ నేతపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. వివరాల్లోకెళితే... పూతలపట్టు మండల వైసీపీ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి తన అనుచరులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం చిత్తూరు నగరంలోని కట్టమంచిలో న్యాయవాదిని కలవడానికి కారులో వచ్చారు. ఈ నేపథ్యంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు శ్రీకాంత్ రెడ్డి కారును వెంబడించి అడ్డగించారు. ఒక్కసారి గా కారుపై గుర్తు తెలియని వ్యక్తులు ఇనుప రాడ్ లతో దాడి చేశారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో పోలీసు వాహనం రావడంతో గుర్తు లేని వ్యక్తులు తాము వచ్చిన వాహనాన్ని అక్కడ వదిలేసి పరుగులు తీశారు. ఈ దాడిలో శ్రీకాంత్ రెడ్డి తో పాటు అతని అనుచరులు ఇద్దరు స్వల్పగాయాలతో బయటపడ్డారు. వెంటనే చికిత్స నిమిత్తం గాయపడిన వారిని పోలీసులు చిత్తూరు ప్రభుత్వ తరలించారు. సమాచారం అందుకున్న చిత్తూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ విజయానంద రెడ్డి ఇతర వైసీపీ నేతలు ఆసుపత్రి చేరుకుని గాయపడ్డ శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించారు. టిడిపి, జనసేన పార్టీ నేతలే శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేశారని విజయానంద రెడ్డి ఆరోపించారు. శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేసిన వారిని తక్షణం అరెస్ట్ చేయాలని ఆయన ఎస్పీని కోరారు. గత కొద్ది రజులుగా వైసీపీ నేతలు, కార్యకర్తలపై అధికారంలో ఉన్న కూటమి నేతలు తరచూ దాడి చేస్తున్నారని, ఇది పద్ధతి కాదని, ఇలాగే కొనసాగితే పరిస్థితి వేరుగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ దాడి సంఘటనపై చిత్తూరు వన్ టౌన్ సీఐ జయరామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్మశానానికి భూమిని కేటాయించండి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మండలం తడుకు పంచాయతీ రంగుంట యానాది కాలని వారు తడుకు లెక్క దాకల సర్వే నంబరు 272/2 లో గత నూరు సంవత్సరాలుగా స్మానం అనుభవంలో వుంది. ఆ భూమిని నా పట్ట అని ఓ రైతు ఇకా మీదట స్మశానం వేరే చోట చేసుకోవాలని బెదిరిస్తున్నారు. ఈ విషయమై తిరుపతి ఆర్డీఓ బి.రామ్మోహన్ శుక్రవారం సాయంత్రం మజ్జిగ గుంటలో గ్రామస్తులతో కలిసి స్మశానం కావాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆర్డీఓ స్పందించి, రంగుంటా యానదులకు స్మశానం ఏర్పాటు చేయాలని పుత్తూరు డిప్యూటీ తశీల్దార్ రమేష్ బాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ఇ.శ్రీనివాసులు, గ్రామస్తులు, బాలయ్య, నాగరాజు, వాళ్ళమ్మ, శేఖర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను తనిఖీ చేసిన ఆర్డీఓ

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మండల పరిధిలో తడుకు గ్రామ పంచాయతీకి చెందిన మజ్జిగుంట వద్ద అక్రమ నిర్మాణాలు ప్రభుత్వ భూమిలో అక్రమానాలు కబ్జాలు మరియు కొనసాగుతున్నాయి. అక్రమ విక్రయాలు అనధికార భవన నిర్మాణాలు యధావిధిగా జరుగుతున్నాయి. రెవెన్యూ పంచాయతీ అధికారులు కనిపించినా వారు పట్టించుకోలేదు కోట్ల రూపాయలు విలువచేసే అన్యాయంగా ఆక్రమించుకొని స్థానికులు తిరుపతి జిల్లా ఆర్డిఓ. బి.రామ్మోహన్ ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి శుక్రవారం సాయంత్రం ఆయన స్వయంగా వచ్చి తడుకు పంచాయతీ పరిధిలో మజ్జిగుంట నందు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆక్రమించుకున్న వారిపై నోటీసులు దారి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పుత్తూరు రెవిన్యూ శాఖ అధికారులపై ఆయన మండిపడుతూ వివిధ విధానాలు సక్రంగా ఉద్యోగం చేయకపోవడం వలన ఇలా అక్రమాలకు పాల్పడతారని తెలిపారు ఇప్పటికైనా పుత్తూరు రెవెన్యూ శాఖ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించకుండా స్థానికులు ఫిర్యాదు మేరకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు అలా లేనిపక్షంలో రెవెన్యూ శాఖ అధికారి గాని సిబ్బంది కానీ సీరియస్ గా వారిపై చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పుత్తూరు డిప్యూటీ తాసిల్దార్ రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

వైఎస్ఆర్‌సిపిని బలోపేతం చేయండి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. చంద్రగిరి మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు సూరి, తాడేపల్లి లోని వైఎస్ఆర్సిపి పార్టీ క్యాంప్ ఆఫీసులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. జగన్ సూరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. విద్యార్థి విభాగం అన్ని విభాగాలతో కలిసి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయటానికి కృషి చేయాలని జగన్ తెలిపినట్లు సూరి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వే చేపట్టాలి

- తిరుపతి రూరల్ ఎంపీడీఓ రామచంద్ర

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నైపుణ్య గణన కార్యక్రమం ఈ నెల 15 నుంచి తిరుపతి రూరల్ మండలంలో ప్రారంభించనున్నట్లు ఎంపీడీఓ రామచంద్ర తెలిపారు.రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్య గణన - 2024 మండల స్థాయి ఒక రోజు శిక్షణా కార్యక్రమం శుక్రవారం తిరుపతి రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు.మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి మండల రిసోర్స్ పర్సన్‌లు హిమబిందు, దేవేంద్ర, యశ్వంతి, హర్షిత్‌లు శిక్షణ ఇచ్చారు. ఇంటింటా నైపుణ్య గణన యువత భవితకు భరోసా నినాదంతో మొత్తం 8అంశాలపై సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వే చేపడతారని ఎంపీడీఓ రామచంద్ర తెలిపారు. 15 నుంచి 59 ఏళ్ల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరి విద్యార్హత, ఏమైనా సాంకేతిక నైపుణ్యాలు ఉన్నాయా.. ఎలాంటి ఉపాధి పట్ల ఆసక్తి ఉంది...లాంటి అంశాలను సేకరిస్తారన్నారు.నైపుణ్య గణనకు సహకరించి,యువత భవితకు బాటలు వేద్దామన్నారు.అనంతరం సర్వేలో విషయ సేకరణ,ఎలాంటి ఇబ్బందులు లేకుండ పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై రిసోర్స్ పర్సన్‌లు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

నేడు కల్యాణ వేంకటేశ్వరస్వామికి పుష్పయాగం

రకరకాల పుష్పాలు, పరిమల భరిత పత్రాలతో నివేదన

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం పుష్పయాగాన్ని వైభవంగా నిర్వహిం చనున్నారు. శ్రీవారికి నిర్వహించే పుష్పయా గంలో సువాసనలను వెదజల్లే రకరకాల పుష్పాలు, పరిమళ భరిత పత్రాలు, వేద మంత్రాలు, మంగళవాయిద్యాలతో నివేదన చేస్తారు. తిరుమల శ్రీవారి ఆలయంలో నిర్వహించే పుష్పయాగానికి సమాంతరంగా కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా పుష్పయాగ మహెూత్సవాన్ని చేసేందుకు ఏర్పాట్లను సిద్ధం చేశారు. 12 రకాల పువ్వులు, 9 రకాల పత్రాలతో పాటు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్యన స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లుకు ప్రత్యేక పూజాదికాలను నిర్వహి స్తారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి ప్రత్యేకంగా టన్నుల కొద్దీ తీసుకువచ్చిన పువ్వులు, పత్రాలను స్వామి వార్ల ముందు రాసులగా పోసి వైదిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అంతకు ముందు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతలతో పాటు గ్రామస్తులు, భక్తులు శ్రీ వినాయకస్వామి ఆలయం నుంచి యాగానికి ఉపయోగించే పుష్ప, ప్రతాలను ఊరేగింపుగా ప్రధాన ఆలయం వద్దకు తీసుకువస్తారు.

మహిళా డిఎస్పీగా విజయ శేఖర్

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూర్ మహిళా డిఎస్పీగా విజయ శేఖరును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా చిత్తూరు మహిళా డిఎస్పి పోస్ట్ ఖాళీగా ఉంది. ఈ నేపథ్యంలో డిఎస్పీలు బదిలీల్లో భాగంగా విజయవాడ వేకెన్సీ లో ఉన్న విజయ శేఖర్ ను చిత్తూరు మహిళా డిఎస్పీగా ప్రభుత్వం నియమించింది.

మూడు రోజుల పర్యటన నిమిత్తం మంత్రి పార్థసారధి రాక

: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మరియు సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి ఈ నెల నవంబర్ 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు మూడు రోజులు తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేయ నున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 వ తేదీ విజయవాడ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి రాత్రి 10 గం.లకు తిరుమల చేరుకుం టారు. 9వ తేదీ ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం తిరుపతి జిల్లా కలెక్టరేట్‌కు 12 గం.లకు చేరుకుని 2 గం.ల వరకు చిత్తూరు ఉమ్మడి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో మరియు సంబంధిత అధికారులతో గృహ నిర్మాణ శాఖ పురోగతిపై సమీక్ష నిర్వహిస్తారు.అనంతరం మధ్యాహ్నం 3.20గం.లకు రామచంద్రపురం మండలం, సి రామాపురం హౌసింగ్ లేఅవుట్ కు చేరుకుని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడుతారు. అనంతరం అక్కడ నుండి బయల్దేరి రాత్రికి తిరుమలలో బసచేస్తారు. మరుసటి దినం 10వ తేదీ ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని మధ్యాహ్నం మూడు గంటలకు విజయవాడకు రోడ్డు మార్గాన తిరుగుప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ధర్మగిరి, గోశాలను సందర్శించిన టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమలలోని ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం, ఎస్వీ గోశాలను శుక్రవారం సాయంత్రం టిటిడి ధర్మకర్తల మండలి చైర్మన్ బిఆర్ నాయుడు సందర్శించారు. ధర్మగిరికి తొలిసారిగా వచ్చిన సందర్భంగా ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని టిటిడి చైర్మన్ కు వేద మంత్రోచ్చారణలు నడుమ వేదాశీర్వచనం నిర్వహించి సంప్రదాయ పూర్వకంగా స్వాగతం పలికారు.అనంతరం విద్యార్థులతో బీఆర్ నాయుడు మాట్లాడారు. విద్యార్థులందరూ తమ కోర్సులలో నైపుణ్యం సాధించి సనాతన ధర్మాన్ని ప్రబోధించాలని కోరారు.ఏదైనా సమస్యలను తాము పరిష్కరిస్తామని, మరోసారి విద్యార్థులందరిని కలుస్తానన్నారు. సనాతన ధర్మాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళాలన్నదే తమ ఉదాత్తమైన సంకల్పమని ఆయన పేర్కొన్నారు.తొలుత ధర్మగిరి ప్రధానోపాధ్యాయులు తిరుమలలో వైదిక సంస్థ ఆవిర్భావం, ప్రాభవం గురించి టీటీడీ ఛైర్మన్‌కి వివరించారు.ప్రత్యేక అధికారి ధర్మగిరి విజయలక్ష్మి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మధుసూదన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.తిరుమలలోని గోశాలను సందర్శించిన ఛైర్మన్ అనంతరం టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు గోశాలను సందర్శించి నవనీత సేవలో పాల్గొన్నారు.నవనీత సేవలో శ్రీవారి సేవకులు చేస్తున్న సేవలను ఆయన పరిశీలించారు, ఏకాంత సేవకు వినియోగించే వెన్నను తయారు చేసే విధానాన్ని పరిశీలించారు, గోపూజలో కూడా ఛైర్మన్ పాల్గొన్నారు. ఎస్వీ గోసాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ రెడ్డి కూడా పాల్గొన్నారు. పెద్ద జీయర్ మఠం సందర్శన పెద్ద జీయర్ మఠాన్ని టిటిడి ఛైర్మన్ సందర్శించి శ్రీ పెద్ద జీయర్ స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అఖిలాండంలో శ్రీ బేడి ఆంజనేయ స్వామికి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు.

ప్రమాణ స్వీకారం చేసిన ఐదుగురు ధర్మకర్తల మండలి సభ్యులు



విశాలాంధ్ర - తిరుమలకల్చరల్ : టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా శుక్రవారం ఉదయం ఐదుగురు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. వీరిలో వి.కృష్ణమూర్తి, సౌరభ్ బోరా, పనబాక లక్ష్మి, సదాశివరావు, జ్యోతుల నెహ్రు ఉన్నారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి చెంత టీటీడీ అడిషనల్ ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. స్వామివారి దర్శనా నంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అడిషనల్ ఈవో అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్,వీజీవోలు సురేంద్ర , రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా కుంబాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మగుడి వీధిలో గల ఏడుగంగల ఆలయంలో శుక్రవారం ఉదయం కుంభాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఈ కుంభాభిషేకం జరిగింది. ఇందులో భాగంగా ఏడుగంగల ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. కర్పూర హారతులతో పాటు పూర్ణిహుతి ఇచ్చారు. కాగా గురువారం రాత్రి ఏడుగంగల ఆలయంలో కుంబాభిషేకానికి కలశ స్థాపన చేసిన చేసిన సంగతి భక్తులకు తెలిసిందే. ఈ కుంభాభిషేక వేడుకల్లో ముక్కంటి ఆలయ ఈవో టి.బాపిరెడ్డి, ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, గుర్రప్పశెట్టి, ఏఈవో లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో దొంగ ఓట్లను తొలగించాలి

తిరుపతి ఆర్డీఓకు వినతిపత్రం ఇచ్చిన పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: దొంగ ఓట్లను ఓటరు జాబితా నుంచి తొలగించి తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని టిడిపి మహిళా నేత, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శుక్రవారం తిరుపతి ఆర్టీఓ కార్యాలయంలో ఆర్టీఓ రామ్మోహన్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రగిరి తాజా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దొంగ ఓట్లను సృష్టించడం జరిగిందని తెలిపారు. 2014 ఎన్నికల నుంచి చంద్రగిరి జాబితాలో పెద్ద మొత్తంలో మృతి చెందిన వారు డబుల్ ఎంట్రీలు, బినామీ ఓటర్ల పేర్లు ఉన్నాయని తెలిపారు. ఈ విషయాన్ని కేంద్ర,రాష్ట్ర ఎన్నికల కమిషన్లకు కూడా తెలియపరచినట్లు చెప్పారు. తమ విన్నపాలను మన్నించి ఎన్నికల కమిషన్ ప్రస్తుతం ఓటరు జాబితాను పునః పరిశీలించి పారదర్శకంగా రూపొందించడానికి చర్యలు చేపట్టిందన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీ కోసం పలుమార్లు అధికారులను కలిసి ఆధారాలతో సహా తెలియజేసినా ఫలితం లేకపోయిందన్నారు. గత ప్రభుత్వంపైన ప్రజలలో వచ్చిన మార్పు, తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారన్నారు. గ్రామాలలో విడతల వారీగా పలుమార్లు ఓటరు జాబితాను పరిశీలించామని, ఆ వివరాలను కూడా అందిస్తున్నామని తప్పులులేని ఓటరు జాబితాను రూపొందించడానికి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.